మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 15.04.2026 | సంపుటి : 01 | సంచిక : 99 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 15.04.2026 | Volume : 01 | Issue : 99 | Pages : 12 | Cost : 2/- |

## దేశానికి గాంధీ, అంబేడ్కర్
# రెండు కళ్లు



బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు

ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహి ంచిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లా డుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని

మిగతా2లో...

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో
# మహిళా రిజర్వేషన్లు

● చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం ● దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ

మిగతా2లో...

## బీహార్ నూతన సీఎంగా
# సమ్రాట్ చౌధరీ

- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్‌కుమార్ రిజైన్



2లో

## ఎపి పోలీస్ శాఖ
# కీలక నిర్ణయం

పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు

జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి



2లో

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న
# ప్రజాప్రభుత్వం

● దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ ● రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ● అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ● విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న

మిగతా2లో...

## పదేళ్ల దుర్మార్గ పాలనలో
# లక్షల దోపిడీ

● కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి ● కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు ● కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



**ఖమ్మం,ఏప్రిల్ 14 :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ

మిగతా2లో...

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం
# ఘనత కెసిఆర్‌దే

● గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

● అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 14 :** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా2లో...

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

వివరాలు 2లో

## నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

వివరాలు 2లో



## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మ్యూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా

మిగతా2లో...

## ప్రజలను బంట్రోతుగా
# చూస్తున్నారా?

● లక్ష్మణ్ వలసపోయారని విమర్శలా ● ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా..? ● రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మా ట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యా ఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

మిగతా2లో...

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతు న్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తు న్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 14 :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

**పాట్నా,14 :**బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా పాలన సాగిస్తున్న సీఎం నితీశ్‌కుమార్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నితీశ్ రాజ్యసభకు వెళ్లడంతో ముఖ్యమంత్రి రేసులో సమ్రాట్ చౌధరీ పేరు ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా , బీజేపీ సీనియర్ నేత మంగళ్‌పాండే తదితరులు సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించడంతో పార్టీ ఎమ్మెల్యేలు ఆయనను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో చౌధరీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రముఖ ఓబీసీ నేత అయిన సమ్రాట్ చౌధరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి బీజేపీ నేతగా ఆయన నిలువనున్నారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. 2017లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్ 14 :**పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయ డం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి,ఏప్రిల్ 14 :** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మ్యూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగింద న్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్ 14 :** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటిసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సాటి లేని జాతి నిర్మాత బీ. ఆర్ అంబేద్కర్.....

- టి యూ డబ్ల్యు జే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్.
- మహనీయుడి ఆలోచనల్ని ప్రతిబింబిస్తున్న మోడీ పాలన.
- వడాయిగూడెంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓం ప్రకాష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోట అంజయ్యలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. సామాజిక సంస్కర్తగా, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, భారత దేశపు తొలి న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ పోషించిన పాత్ర మన జాతి నిర్మాణంలో కీలక పాత్ర వహించిందన్నారు. నేడు ఆయన 135వ జయంతిని దేశం మొత్తం గొప్పగా జరుపుకుంటుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడిని జాతి నిర్మాణంలో భాగమయ్యేలా కృషి చేసేందుకు అడుగులు వేయించడంలో ఆయన ఆలోచనలోని అసాధారణ స్ఫూర్తి ప్రేరణ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. భారత 77 ఏళ్ల స్వతంత్రాన్ని పురస్కరించు కొని దేశవ్యాప్తంగా 'స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు' జరుపుకుంటున్న నేపథ్యంలో అంబేద్కర్ ఆలోచనలోని గాంభీర్యాన్ని జాతి నిర్మాతగా ఆయన పోషించిన పాత్ర,దేశాన్ని గొప్ప శక్తిగా ఎదిగేలా , సామాజికంగా అన్ని వర్గాలను బలోపేతం చేసేలా ఆయన పోషించిన పాత్ర , దేశాన్ని గొప్ప శక్తిగా ఎదిగేలా , సామాజికంగా అన్ని వర్గాలను బలోపేతం చేసేలా ఆయన చేపట్టిన చర్యలను పరిపూర్ణంగా ప్రతిఫలింప చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా, చురుకైన రాజకీయ నాయకుడిగా, ప్రసిద్ధ న్యాయవాదిగా , గొప్ప జాతీయ చట్టసభ సభ్యుడిగా , అద్భుతమైన పండితుడిగా , విజ్ఞాన ఖని ఆయన ఆచార్యుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశం నిర్మాణానికి అసాధారణ కృషి చేశారని తెలిపారు. పంచాయతీ సెక్రటరీ ఆమని, ఉప సర్పంచ్ సుక్కల శంకర్, వార్డు సభ్యులు బబ్బూరి సభిత, పబ్బాల ఉమ, బబ్బూరి భరత్ గౌడ్, కోట సుధాకర్, కోట సుధావాణి, కోట దీప, నాయకులు రాసాల నర్సింహ యాదవ్, జక్కుల చంద్రయ్య యాదవ్, గుండు రవి, మాజీ సర్పంచ్ కోట పెద్ద స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు కోట చంద్రశేఖర్, కోట చిన్న స్వామి, కోట ఉపేందర్, కోట అంజనేయులు, కోట సుధాకర్, కోట స్వామి దాసు, కోట పోషయ్య, కోట ముత్యాలు, కోట రాజయ్య, కోట యాదగిరి, కోట భాను, కోట సాయి, కోట వెంకటేష్, కోట చందు, నోముల నర్సింహ తదితరులున్నారు.

# మంథనిలో కొనసాగుతున్న కుల వివక్ష.

- కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు. మంతని లింగయ్య.





**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అలంకరణకు ముందు కుల వివక్ష వ్యతిరేకపోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లింగయ్య కట్టిన ఫ్లెక్సీని మంత్రి మెప్పుకోసం తీసిన కొందరు దళిత నాయకులు అదే అంబేద్కర్ కు అడ్డంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీని తొలగించడానికి మాత్రం అధికార పార్టీ భయంతో ఫ్లెక్సీని తీసివేస్తే ఏమైద్దో అన్న భయంతో తీసివేయకుండా కుల వివక్ష పోరాట సమితి ఫ్లెక్సీని మాత్రంతీసేసిన దళితులు నిజంగా మంతినిలో కుల వివక్ష లేకపోతే అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కట్టిన కుల వివక్ష పోరాట సమితి ఫ్లెక్సీని ఎందుకు చించివేశారని దీనికి కారణం చెప్పాలని మంతెన లింగయ్య డిమాండ్ చేశారు

# జోగిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ పుట్టినరోజు వేడుకలు



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 14 జిల్లా ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పుట్టినరోజు సందర్భంగా జయంతి వేడుకలు జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు నిర్మించినటువంటి భారత రాజ్యాంగాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి అదే విధంగా కులం,మతం తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కొందరి వాడు కాదు అందరివాడు ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆయన పెట్టిన భిక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ కృష్ణారెడ్డి,వైస్ చెర్మన్ సత్యనారాయణ (చిట్టిబాబు), జగన్మోహన్ రెడ్డి, గూడెం మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్, పట్లోళ్ల ప్రవీణ్, కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది అంబేద్కర్ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ర్యాలీ -డీలిమిటేషన్‌పై ఎంపీ వంశీ గళం







**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 14:** పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పెద్దపల్లి కమాన్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు ఎంపీ గారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ..డీలిమిటేషన్ ప్రక్రియ న్యాయబద్ధంగా, అందరికీ సమాన న్యాయం కల్పించే విధంగా జరగాలని పేర్కొన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.బిజెపి పార్టీ స్వలాభం కోసం డీలిమిటేషన్‌ను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని,దీనిపై పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా డీలిమిటేషన్ అంశంపై తెలంగాణ గళాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యా సంస్థలను ప్రారంభించి, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పారు.చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నామని పేర్కొన్నారు.రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని,ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాంటి ప్రపంచ మేధావి భారతదేశంలో పుట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఎంపీ వంశీ పేర్కొన్నారు.

# వెంకట్రావుపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 14:** వెంకట్రావుపల్లి, ఏప్రిల్ 14: గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ ఒక ప్రముఖ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి అమూల్య సేవలు అందించినందుకు ఆయనకు భారతరత్న పురస్కారం లభించిందని తెలిపారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్లపల్లి రవి, వార్డు సభ్యులు రేచవేని లక్ష్మీ మల్లయ్య, కటికిరెడ్డి తిరుపతి, దాడి రాజయ్య, కొమ్మ లక్ష్మీ మల్లేశం, పసుపునుటి రవి, బడుగు శ్రీనివాస్, అరికొల్ల మల్లేశం పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మంద స్వామి, కటికిరెడ్డి నర్సయ్య, వేల్పుల సందీప్, బడుగు మల్లేష్, వెంకయ్య, మహేందర్, మచ్చ వెంకటేశం, వరికొల్ల మల్లేశం, మచ్చ తిరుపతి తదితరులు హాజరయ్యారు.

# యువత ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి:

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 14:** యువత మనోవేదనకు గురై ఆత్మహత్యల బాట పట్టడం సమాజానికి ఆందోళన కలిగించే విషయమని, ఆత్మహత్యలు ఎప్పటికీ సమస్యలకు పరిష్కారం కావని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ, ఇటీవల కాలంలో కొమరే గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు, సిద్దిపేటలో ఎంబీబీఎస్ విద్యార్థిని వంటి ఘటనలు చోటుచేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకే యువత బలవన్మరణాలకు పాల్పడటం ఆందోళనకరమని అన్నారు.యువత ఇటువంటి విపత్కర నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తరహాలో ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ స్థాయిలో సైకాలజిస్టుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను మనోవేదన నుంచి బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, ఇలాంటి టోర్నమెంట్లు యువకులకు పరస్పర సంభాషణకు వేదికగా మారి ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు.తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా డా . బి . ర్ . అంబేద్కర్ , జ్యోతిరావు పూలే వంటి మహనీయులు మహిళల హక్కులు, ఆస్తి హక్కుల కోసం చేసిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట సర్పంచ్ మెడగొని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు శ్రవణ్, వెంకటేష్, కిట్టు యాదవ్, రఘు, మీడియా ఇంచార్జ్‌తో పాటు బీసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో అంబేద్కర్ జయంతి ర్యాలీ

- డీలిమిటేషన్‌పై ఎంపీ వంశీ గళం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమాన్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎంపీ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఎంపీకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ, డీలిమిటేషన్ ప్రక్రియ న్యాయబద్ధంగా, అందరికీ సమాన న్యాయం కల్పించే విధంగా జరగాలని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా సీట్ల పెంపు కోసం రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.బీజేపీ పార్టీ స్వలాభం కోసం డీలిమిటేషన్‌ను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ, దీనిపై పార్లమెంట్‌లో రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా ఈ అంశంపై రాష్ట్ర గళాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యాసంస్థలను స్థాపించి, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తున్నామని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం








**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 14:** ఈరోజు మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా,, బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -BLR ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవన్ నందు అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించి..అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది.. అనంతరం నాయకులు, సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ గారి విగ్రహం ప్రాంగణంలో న్యాయ భోజ్ - సహ పంక్తి భోజనాలు చేయడం జరిగింది. అనంతరం BLR బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత బ్లెడ్ బ్యాంక్ ప్రారంభించి దాతలు రక్త దానం చేసారు..అనంతరం BLR బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు..ఈ కార్యక్రమం వేసవి కాలం వరకు కొనసాగుతుందని తెలియ జేసారు..ఈ సందర్భంగా MLA -BLR మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి మీ అందరితో కలిసి ఇలా ఘనంగా నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. .బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నాం...కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ముందుంటుంది...దళితులు, గిరిజనులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారు చేసిన పోరాటం మరువలేనిది...యన బాటలోనే నడుస్తూ, ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుంది అని అన్నారు చదువుకో, వ్యవస్థీకృతం అవ్వు, పోరాడు అన్న బాబాసాహెబ్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలి...పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి... అందులో భాగంగా ప్రజా ప్రభుత్వం రాష్టంలో విద్యకు పెద్ద పీట వేస్తుంది అని అన్నారు.. ప్రజా పాలనలో భాగంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు మరియు, సన్నబియ్యం, ఇతర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా మా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు..చివరగా, దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించ బడాలన్నా, సామాజిక అసమానతలు తొలగిపోవాలన్నా అంబేద్కర్ గారి సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలు...ఆయన ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు... ఇలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో కూడా కుల, రాజకీయ పార్టీలకి అతీతంగా అందరం ఐకమత్యంతో భాగస్వాములు అవ్వాలని అన్నారు..ఈ కార్యక్రమంలో అధికారు లు, మిర్యాల గూడ నియోజకవర్గ అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు, మరియు BLR బ్రదర్స్ పాల్గొన్నారు..

# స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమూల్యమైనవి

● మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ బాబు.
● స్వర్ణభారతి ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయం

**కోదాడ, ఏప్రిల్ 14/ ప్రజావాణి :** స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో సాలార్జింగ్ పేట లో యశోద హాస్పిటల్ మలక్ పేట్ సౌజన్యం తో నిర్వహించటం అభినందనీయం అని కుసుమ బాబు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు పేద ప్రజలకి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించటం, తద్వారా వాడవలసిన మందులు వైద్యులు సూచించారు విశిష్ట అతిధిగా వైస్ చైర్మన్ మల్లీశ్వరి, పైడిమర్రి సత్యబాబు పాల్గొన్నారు ట్రస్ట్ ప్రధానకార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు కంటి కి సంభందించిన 320 సర్జరీలు లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించాము ఈ క్యాంపు ద్వారా 250 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి షుగర్, బి పి ఈసీజీ , 2డి ఈసీహెచ్చో , థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల



ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, బొగ్గాలరపు రామమూర్తి,దేవరశెట్టి శంకర్రావు, కొండూరి మాధవి, శ్రీనివాసరావు ట్రస్ట్ సభ్యులు యశోద హాస్పిటల్ నర్వహకులు శ్రీధర్, రవితేజ, రాధిక,9వ వార్డ్ ఇంచార్జి శోభన్, మాజీ కౌన్సిలర్ మదర్, ఖాసీం, జానీ, అవినాష్, జానీ పాల్గొన్నారు





# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**పెద్దపల్లి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా మరియు న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడి, దళితులు మరియు మహిళల హక్కుల సాధనకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. బౌద్ధమతాన్ని స్వీకరించడం ద్వారా సమాజానికి సమానత్వ సందేశాన్ని అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ప్రజావాణి శాయంపేట:** అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నరు ఆయన 135వ జయంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించిన గొప్పతత్వవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు . రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా రిజర్వేషన్ల అమలు ప్రక్రియ గాని, పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాజ్యాంగ విలువలను పెంపొందించే విధంగా కృషి చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే భారత దేశ పౌరుడు విశ్వ నరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని గుర్తు చేశారు. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి దుబాసి కృష్ణమూర్తి పత్తిపాక సర్పంచ్ గజ్జి ఐలయ్య నిమ్మల రమేష్ డిటి రెడ్డి మారేపల్లి కట్టయ్య సాంబయ్య శంకరాచారి వీరన్న దామర కొండ కొమురయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

■ జమ్మికుంట పట్టణంలోనీ 14వ వార్డు లో డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న
■ స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డితో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
■ వార్డు కౌన్సిలర్ శిరీష రవి కౌన్సిలర్ డాక్టర్ సురంజన్

**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలో 14వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విధ్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు



సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి వారి ఆశయ సాధన యువత ముందుకు కొనగలని తెలిపారు ఈ



కార్యక్రమంలో వీరితో పాటు వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్ కౌన్సిలర్ శిరీష రవి కౌన్సిలర్ డాక్టర్ సురంజన్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్ పొనగంటి రాము కౌన్సిలర్లు మాజీ సొసైటీ డైరెక్టర్ పొనగంటి సంపత్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి, ధర్మారం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
● వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్



**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ భారత



రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్తభారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు భారత రాజ్యాంగ నిర్మాతగాభారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతనాయకుడు ప్రజాస్వామ్య స్ఫూర్తికిప్రతీకగానిలిచినమహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ పోలు బిక్షపతి, పోల్నేని వేణు, కోలకానీ రాజు, పోల్నేని అజయ్, బత్తుల లక్ష్మణ్, గుర్రం పరశురామ్, చింతల శ్రీనివాస్ కుతటి తిరుపతి బొద్దుల రవీందర్ పొడేటి రామస్వామి, దేశిని కోటి, వీరేశలింగం అంజన్న తదితరులు పాల్గొన్నారు

# సావర్ గావ్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు.

● భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ పుట్టినరోజు వేడుకలు



**మన సమగ్ర ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 14 :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావర్గావ్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పుట్టినరోజు సందర్భంగా జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ కపిల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. సర్పంచ్ కపిల్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించినటువంటి భారత రాజ్యాంగాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి అదే విధంగా కులం,మతం తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు.. మాజీ ఉపసర్పంచ్ శంకర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కొందరి వాడు కాదు అందరివాడు ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆయన పెట్టిన భిక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సర్పంచ్ కపిల్ , ఉప సర్పంచ్ సుధాకర్ , గ్రామ పెద్దలు ఉత్తంరావు పటేల్ , రవి రాథోడ్ , రవి తదితరులు గ్రామస్తులు గ్రామ పెద్దలు దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న యం. పి. బలరాం నాయక్ మరియు ఎంఎల్సీ డ టీపీసీసీ ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్







**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 14:** నేడు ఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో యం. పి. బలరాం నాయక్ మరియు ఎంఎల్సీ డ టీపీసీసీ ఆదివాసి చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలు, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం గురించి ఈ సందర్భంగా ప్రసంగించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శశాంక్ గోయల్ IAS అద్విత్ సింగ్ IAS పాలకీడు మాజీ జడ్పీటీసీ మోతీలాల్ , అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండల కేంద్రంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..

**ఏప్రిల్ 14 ప్రజావాణి చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలో డా: బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్సై సందీప్ రెడ్డి, ఎంపీఓ భూపాల్ రెడ్డి, సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఉస్తేల సృజన, మాజీ ఉప సర్పంచ్ షేక్. అమీర్ సాబ్, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు మాతంగి కోటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాలచంద్రుడు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. డా: బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే మహోన్నత విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల



అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విద్య, ఐక్యత, ఉద్యమం అనే అంబేద్కర్ సూక్తులను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, సమాన హక్కులు అందరికీ చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి పేదవారికి దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల ప్రతినిధులు, పత్రికా విలేకరులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రవి పటేల్

**ప్రజావాణి శాయంపేట** భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఉన్న పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించాలంటే అంబేద్కర్ గారి ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాల సాధనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి ఉందని, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు బండి సునీల్ యాదవ్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శ్రీకాంత్, వెంకటేష్ ,లక్ష్మణ్ పార్టీనాయకులు పాల్గొన్నారు.



# తవణంపల్లి మండల దళిత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**తవణంపల్లి ఏప్రిల్ 14 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ శిల్పి భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి మండల దళిత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని, తవణంపల్లి మండల జడ్పిటిసి భారతి మధు కుమార్, అలాగే దళిత నాయకులు సుమారు 500 మంది దళితులు పెద్ద ఎత్తున పాల్గొని టీ. పుత్తూరు రోడ్డు నుండి అతి భారీ గజమాలతో, డప్పు వాయిద్యాలతో, ఉత్సాహంగా అంబేద్కర్ నినాదాలతో, టపాకాయలు పేలుస్తూ, ర్యాలీగా వచ్చి డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బారి కేక్ కట్ చేసి, అంబేద్కర్ జోహార్ అనే నినాదాలతో నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తవణంపల్లి మండలం జడ్పిటిసి భారతి మధుకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఈ సందర్భంగా కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ సీనియర్ దళిత నాయకులు రవిప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయడంలో, అంబేద్కర్ పాత్ర కీలకమని ఆయన అందించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులను, స్వేచ్ఛను ప్రసాదించిందని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆయన జయంతిని సామాజిక న్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం లీగల్ అడ్వైజర్ విద్యావేత్త అయిన డా.మధు కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని తల్లిదండ్రులు రాంజీ మకోజీ సక్పాల్, భీమరాయ్, ఆయన దళిత కుటుంబంలో పుట్టారని చిన్నప్పటి నుంచే కుల వివచ్చను ఎదుర్కొన్నారని ఈ అనుభవాలే ఆయనను మార్పు కోసం పోరాడేలే చేశాయని చదువు ద్వారానే జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి కష్టపడి చదివారని విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించారని, తెలిపారు. లండన్ లో ఆర్థిక శాస్త్రంలో పి హెచ్ డి పూర్తి చేశారని విదేశాల్లో చదివి తిరిగి భారతదేశానికి వచ్చిన





తర్వాత కూడా ఆయనకు వివక్ష ఎదురైందని కానీ ఆయన వెనక్కి తగ్గలేదని తెలిపారు. విద్య ద్వారా దళితులు ఎదగాలనే ఆయన నమ్మకం. అందుకే ఆయన ఎప్పుడు చదువు.. పోరాడు.. సాధించు.. అనే సందేశం ఇచ్చారని, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, అనే విలువలను రాజ్యాంగంలో చేర్చాలని ఈ రాజ్యాంగం వల్లే రిజర్వేషన్లు హక్కులు అందరికీ లభించాలని ఈ సందర్భంగా తెలిపారు. కుల వ్యవస్థ అంటరానితనం వంటి సమస్యలపై ఆయన తీవ్రంగా పోరాడారని, ఆయన కృషి వల్లే అంటరానితనం చట్టపరంగా నిషేధించబడిందని, దళితులకు ఆత్మవిశ్వాసం కలిగించారని, భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రిగా రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారని అంబేద్కర్ గారి జీవితమంతా పోరాటమేనని కుల వివక్షణ తొలగించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేదలు, బలహీన వర్గాల కోసం, నిరంతరం పోరాడని కొనియాడారు. ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారని, ఇది ఒక సందేశం, సమానత్వం కోసం, న్యాయం కోసం, పోరాడాలని గుర్తుచేసే రోజు అని, దళితులకు ఇది ఒక గౌరవ దినం, భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా అంబేద్కర్ జయంతిని జరుపుకోవాలని ఎంత గొప్ప విషయమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న మరణించారని కానీ ఆయన ఆలోచనలు ఆశయాలు ఇప్పటికీ జీవిస్తున్నాయని, ఆయన జీవితం మనకు గొప్ప పాఠం, ఎంత కష్ట వచ్చినా చదువు పట్టుదలతో ఎదగాలి. సమాజంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలి అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు ఆయన ఒక మార్గదర్శి, ఆయన చూపిన మార్గంలో నడిస్తే మన సమాజం మరింత మంచిగా మారుతుందని అందుకే అంబేద్కర్ జయంతి రోజున మాత్రమే కాదు ప్రతిరోజు ఆయన గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను పాటించడం మనందరి బాధ్యతని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మాజీ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవిడ్ మాట్లాడుతూ దళితులు ఎక్కడున్నా ఐక్యమత్తంగా కలిసిమెలిసి అంబేద్కర్ కల్పించిన హక్కులను పొందుకోవాలని తెలిపారు. అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ షణ్ముగం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడంలో దళితులు ముందుండాలని, ఆయన చూపిన మార్గాలను నేటి భావితరాలకు అందించాలని, అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఉపయోగించు కుంటూ దళితులు ఆర్థికంగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు జగపతి, అంబేద్కర్ కమిటీ గౌరవ అధ్యక్షులు మురుగన్, సెక్రటరీ ఎకరాజ్, ఉపాధ్యక్షులు చిన్నయ్య, రీటాబాబు, మురుగేషన్, మరియు చిట్టిబాబు, మాజీ సర్పంచ్ పుణ్యసముద్రం కుమార్, జయ కుమార్, అనంత కుమార్, పైమాగం ప్రశాంత్, గోవిందు, వెంకటేష్, చలపతి, మణిరాజ్, గంగయ్య, జగదీష్, నీలకంఠం, సుగుణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ గరిడేపల్లి లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14** గ్రామపంచాయతీ గరిడేపల్లి పరిధిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సర్పంచ్ గారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సర్పంచ్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ సౌభ్రాతత్వం సమాన హక్కులు కల్పించుటకు కృషిచేసిన మహనీయుడు అని గుర్తు చేస్తూ కొనియాడినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు వార్డ్ మెంబర్లు సూపర్వైజర్ అంజయ్య ఏఎన్ఎం కవిత అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ వివో ఏలు గ్రామ పంచాయతీ సిబ్బంది మేకపోతుల అఖిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మైలారం గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి పూలమాలువేసి నివాళులర్పించారు దేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లెబోయిన తిరుపతి ఉపాధ్యక్షులు పెండెల పవన్ యువజన నాయకులు మసికే కళ్యాణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడిపే కళ్యాణ్ మరియు గ్రామ పంచాయితీ పాలకవర్గం గ్రామ పెద్దలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 14:** మంథని పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని,అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు.గత పది సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం,మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సమర్థమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామ ని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఎస్సీ సెల్ నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ,అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# జుక్కల్ గ్రామపంచాయతీ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 14:** జుక్కల్ గ్రామపంచాయతీ పరిధిలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సర్పంచ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సర్పంచ్ మాట్లాడుతూ .....అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ సౌభ్రాతత్వం సమాన హక్కులు కల్పించుటకు కృషిచేసిన మహనీయుడు అని గుర్తు చేస్తూ కొనియాడినారు .. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ పిర్దోస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రాజు,వార్డు సభ్యులు సాయినాథ్ , నీరుడి యాదవ్, హైదర్, మోతే తుకారం, ప్రకాష్ ,శకుంతల, చంద్రవ్వ, యువ నాయకులు విజయ్ కుమార్ సెట్, వాటర్ మ్యాన్ ఆశు ఖాన్, వీరేశం , సమాద్ , విట్టల్, నిరిడి రాజు, అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గుగ్గిళ్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**బెజ్జంకి, ఏప్రిల్ 14(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ పంచాయితీ ఆవరణలో ఘనంగా నిర్వహించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధి,సామాజిక చైతన్యం పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుగ్యానీ లావణ్య –మోహన్, వార్డు సభ్యులు కొంకటి సంపత్, కొంకటి కుమార్, కొంకటి సురేష్, పోతూ భూలక్ష్మి,ర్యాకం అనిత, దూశెట్టి రాజిరెడ్డి, గుగ్గిళ్ల లావణ్య, పంచాయితీ కార్యదర్శి వంశీధర్,బోయిని ప్రశాంత్, అంబేద్కర్ సంఘం సభ్యులు,ఎంఆర్ పీఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నసురుల్లాబాద్ మండల అన్ని గ్రామాలలో డాక్టర్ బి అంబేద్కర్ 135వ వ జయంతి వేడుకలు



**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 14 (ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండల పరిధిలో అన్ని గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారము పలు గ్రామాలలో యువజన సంఘాలు పలు పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్వీట్లు, డీజే నాట్యంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోని వారి జీవితాలలో వెలుగులు వచ్చాయని అని అన్నారు. అట్ట అడుగు వర్గాల కోసం అంబేద్కర్ దూర దృష్టితో ఆయా వర్గాలకు న్యాయం చేయాలని రాజ్యాంగంలో వారికి ప్రత్యేకమైన హక్కులను కల్పించారని. వారి సేవలను కొనియాడారు.1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌలో





జన్మించారు. అయినా తన జీవితమంతా సమాజంలోని అనవుగారిన వర్గాల అభి ఉన్నతకి అంకితం చేశారు. రాజ్యాంగం ముస్తాబ్దియ కమిటీకి చైర్మన్ మరియు సభ్యుడిగా డాక్టర్ అంబేద్కర్ వ్యక్తిగత పౌరుల కోసం విస్తృత పౌర స్వేచ్ఛలకు రాజ్యాంగం హామీలు మరియు రక్షణలను అందించారు. ఇందులో మత స్వేచ్ఛ హక్కు అంటరానితనం నిర్మానుల మరియు అన్ని రకాల వివక్షలను నిదేదించడం వంటివి ఉన్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత సమానత్వానికి ప్రతీక సామాజిక న్యాయానికి మనోన్నత పోరాట యోధుడు డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి హృదయ పూర్వక పూలమాలలు వేసి నివారాలు అర్పించారు. డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక మహానుభావుడు మాత్రమే కాదు. కోట్లాదిమంది జీవితాలను మార్చిన మా విజ్ఞాని దురాదృష్టి కలిగిన నాయకుడు. అయినా సమాజంలో ఉన్న అనుమాన తలను తొలగించినందుకు తన జీవితాన్ని అంకితం చేసి, ప్రతి వ్యక్తి సమాన హక్కులు, కలగాలని నియంతరం కృషి చేశారు. విద్య శక్తి ఐకత్యే బలం, న్యాయమే మార్గం అని సిద్ధాంతాలతో ఆయన ముందుకు సాగి, భారతదేశానికి ఒక శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించారు. అంబేద్కర్ ఆలోచనలు ఈరోజు కూడా ప్రతి యువకునికి మార్గదర్శనంగా నిలుస్తున్నాయి. సమాజంలో ఉన్న వివక్షులు అన్యాయాలు నిర్మించాలటానికి ఆయన చూపిన దారి మన అందరికీ స్ఫూర్తి దాయకం ఆయన కలల గన్న సమానత్వం సమాజానికి నిర్మించడం మన అందరి బాధ్యత. ఈ పవిత్ర దినాన మనం ఆయన ఆలోచనలను, ఆశయాలను ఆచారణలో పెట్టి సమాజ అభివృద్ధికి కట్టుబడి పని చేద్దాం. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించే దిశలగా అడుగులు చేయడం ద్వారా అంబేద్కర్ నిజమైన నివాళి అర్పించి అర్పించిన వారవు తాము. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షు లు సభ్యులు నాయకులు ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట మండల కేంద్రంలో గండ్ర దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు





**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలో అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి గార్ల ఆధ్వర్యంలో, భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ ఓ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గార్ల పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ సంఘాల అధ్యక్షులు, రైతుబంధు సమితి నాయకులు, మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుధవారం,
ఏప్రిల్ 15, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



## పెద్దపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

● మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మైనింగ్ & కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణానికి చేరుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే ఈరోజు దేశం ప్రపంచంలో ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణకు ఆయన రూపొందించిన రాజ్యాంగం మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తన వ్యక్తిగతంగా 100 అంబేద్కర్ విగ్రహాలను దానం చేయడం జరిగిందని, ఇది తనకు గర్వకారణమని చెప్పారు. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అంబేద్కర్ దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసి, వారికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని మంత్రి కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా . బి . ర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సహచర ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా అధికారులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, అభిమానులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



**రాయికల్;ఏప్రిల్ 14(ప్రజావాణి):** వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కూలీలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ దేవుని రవి సూచించారు. మంగళవారం రాయికల్ మండలంలోని చెర్లాకొండాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశానికి ఆశ కార్యకర్త తో వెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేకువ జామునే కూలీలు పనులకు వెళ్లాలని సూచించారు. ఎండ వేడిమి పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు మధ్య మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకుంటూ పనులు చేయాలన్నారు. తల తిప్పడం,వాంతులు, విరోచనాలు,అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ సలహాలు తీసుకొని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాకేష్ ,ఏఎన్ఎం లత, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపురంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా



**ఏప్రిల్ 14 ప్రజావాణిచింతలపాలెం :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గుడిమల్కాపురం గ్రామంలో సర్పంచ్ పొల్నేడు నర్సమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత విశేషాలను గుర్తుచేస్తూ, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి దేశానికి ఆదర్శమని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పొల్నేడు శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, కార్యదర్శి అనిత, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామ ప్రభాకర్, గ్రామ పెద్దలు, ఏ ఎన్ ఎం ఎస్ , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ ఫిర్యాదు





**ప్రజావాణి//గోదావరిఖని** పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌పై బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలను, వ్యాపారులను బెదిరిస్తూ అర్ధరాత్రి అక్రమ కూల్చివేతలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఓటు వేసినందుకు బెదిరించడం, ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. మంథనిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు చట్ట విరుద్ధమని, వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పటికీ, పోలీసులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండంలో ప్రజాపాలన గాడి తప్పిందని, దీనిపై రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మనం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన...

- మన ఆత్మగౌరవం..ఆకలి కోసం ఆలోచన చేయని మూడోట్లున్న కుటుంబం
- అవమానాల నుంచి ఉద్భవించిందే మహనీయుల దీక్షా
- ఐస్‌గడ్డతో చంపే ఎమ్మెల్యే ఉండగా ఇంకా నరకడమెందుకు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 14 :** మన సమాజం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన అని, ఆనాడు ఆ ఆలోచన చేసిన మహాత్మాజ్యోతిరావు పూలేను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో అంబేద్కర్‌నగర్. ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి వరకు మహనీయుల చరిత్రను తెలుసుకోమో అప్పటి వరకు చరిత్రను సృష్టించలేమన్నారు. 199 సంవత్సరాల క్రితం మనకోసం ఆలోచించి అవమానపడి చనిపోయిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మనకు ఓటు ఉంటేనే గౌరవిస్తరని ఆనాడే ఆలోచన చేసి ఓటు ఇచ్చినా ఇవాల్టి వరకు ఎదుటి వాళ్లు ఎందుకు గౌరవించబడు తాండ్లో బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఎందుకు అగౌరవించబడు తుండ్లో అర్థం కావడంలేదని ఆయన వాపోయారు. 80శాతం ఉన్న మన ఓట్లను వేయించుకుని మూడు ఓట్లు ఉన్న ఒక కుటుంబం రాజ్యం ఏలుతూ మన ఆత్మగౌరవం, సమాజం ఆకలి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. మహనీయులు ఎప్పటి వరకు సమాజంకు తెలియదో అప్పటి వరకు గౌరవించబడమని అర్థం అయిందని,ఆ అమానం నుంచి ఉద్భవించిందే ఈ మహనీయుల దీక్ష అని ఆయన అన్నారు. ఆనాడు అంబేద్కర్‌నగర్‌లోకి కుంటలోకి మురికినీరు తీసుకువచ్చి ఇప్పుడున్న ఎమ్మెల్యే మళ్లీ అదే అంబేద్కర్ కుంటను మురికికూపంలా మార్చాలని చూస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బన్నెచెరువు నుంచి నీళ్లు అంబేద్కర్‌కు తీసుకువచ్చి, మూడేళ్ల కాలంలో చుక్కనీరు రాకుండా చేశారన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుంటే ఇక్కడి ఎమ్మెల్యే మాత్రం రాజ్యాంగం పట్టుకోడన్నారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో అంబేద్కర్ ఫోటోలు ఫ్లెక్సీలో పెట్టి అధికారంలోకి వచ్చినతర్వాత ఎక్కడా ఫోటోలు కన్పించడం లేదని, మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 80శాతం ఉన్న సమాజాన్ని వాడుకోవడం తప్ప వారి గురించి ఆలోచన చేయరన్నారు. మనం ఓట్లు వేసి గెలిపించి అధికారం ఇస్తే ఐటీ కంపెనీలు వస్తే ఓట్లేసిన సమాజానికి భవిష్యత్ కోసం మాత్రం ఆలోచన చేయరన్నారు. రాజ్యాంగంలో పదేండ్ల వరకు అందరు సమానం కావాలని ఉంటే 75ఏండ్ల తర్వాత కూడా ఇండ్లు,పెన్షన్ ఇచ్చినం ఎమ్మెల్యే చెప్పుకోవడం ఎంత అవమానమో అని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు ఎదురైనా సమాజం చైతన్యం మేలు కొలుపుకు తాము పోరాటం చేస్తామని, ఈనాడు రామగుండం ఎమ్మెల్యే నరికేస్తం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇక్కడే ఐస్ గడ్డతో చంపేసే ఎమ్మెల్యే ఉండగా మీరు నరుకుడెందుకన్నారు. ఎమ్మెల్యేలకు అర్థం కావాలే ఇండ్లు కూలిగొట్టినంత ఈజీ కాదు నరికేస్తమని మాట్లాడటం అని అన్నారు. అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే తమకు ఆదర్శమని, ఆ దిశగానే పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాపరులను స్థానిక నాయకులు పూలతో అభిషేకం చేసి అభినందనలు తెలిపారు.

## యాదాద్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

● నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు అవగాహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలచే ప్రతినిధులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా , సామాజిక న్యాయానికి మార్గదర్శిగా , అణ గారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ , విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి , భారతదేశానికి గొప్ప దిశా నిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన చేసిన గొప్ప కృషి. సమాజంలో ఉన్న అస మానతలను తొలగించేందుకు , కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. "విద్య పొందండి సంఘటిత మవండి పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు , దళితులు , బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి , సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం , సోదర భావం , న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి. చివరగా మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలిని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు

## నవభారత దార్శనికుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి

● ఆళ్లపల్లి మండల కేంద్రంలో జయంతి వేడుకలు



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 14:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సమావేశానికి గొగ్గల వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగారాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ ప్రజలలో సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం జీవితాంతం పోరాటం చేసి వారికి ఆశాజ్యోతి గా నిలిచారని పేర్కొన్నారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని గుర్తుచేశారు. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకొని, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నర్సింహారావు, ఉప సర్పంచులు పాయం బాబురావు, పాయం రాంబాబు, మాజీ కోపరేటివ్ సభ్యులు ఈసం సాంబశివరావు, సాగబోయిన సురేష్, రామకృష్ణ, అక్షరశ్రీ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కీసరి రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండే రాంబాబు, ఉపాధ్యక్షులు దొడ్డి రాము, బందు మల్లేష్, బొమ్మెర నరసింహారావు, కొమరం సతీష్, కంచర్ల రవి, జోగ శివకృష్ణ, సత్యనారాయణ, రాఘవులు, ఇనుముల సమ్మయ్య, కీసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్, ఎం జె ఎఫ్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో డా, బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..



**కోదాడ, ఏప్రిల్ 14/ ప్రజావాణి :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం స్థానిక కోదాడ పట్టణం కూరగాయల మార్కెట్ వద్ద మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్,ఎం జె ఎఫ్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పునస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది అనంతరం ఎమ్మార్పీఎస్ ఏపూరి రాజు మాదిగ సూర్యాపేట జిల్లా కన్వీనర్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కర్ల విజయరావు మాదిగ విహెచ్పిఎస్ జాతీయ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్ మాదిగ ఎంజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ ఈ దేశంలో, ప్రపంచంలో ఉన్నటువంటి గొప్ప చదువులు చదివి స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన వ్యక్తి అని, దళిత వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ముందుకు పోవడానికి, అలాగే దళిత ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్ నుండి పార్లమెంట్ స్థాయికి ఎదగడానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ఫలాలే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోని ఆయన చరిత్రను, సిద్ధాంతాలను ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాము మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎం జె ఎఫ్ నాయకులు పిడమర్తి గాంధీ మాదిగ , తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్ మాదిగ, ఎర్రుల ప్రకాష్ నారాయణ, గంధం కోటయ్య, పంది కళ్యాణ్, కుర్రీ నాగరాజు, ఎర్రుల శ్రావణ్, మాతంగి కళ్యాణ్, సోమపంగు బాబు, బొర్రా వంశీ, మరియు చిలుకూరు మండల ఎంఈఓ మాగి గురవయ్య, ఎం.ఈ ఎఫ్ కోదాడ డివిజన్ అధ్యక్షులు నందిగామ ఆనంద్, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి రవి, ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపాటి సైదులు, ఎం ఈ ఎఫ్ కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, ఎంఈఎఫ్ కోదాడ డివిజన్ కోశాధికారి గంధం బుచ్చారావు, ఎం ఇ ఎఫ్ మహిళా నాయకురాలు వెంకటరమణ లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసింది అంబేద్కర్....

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.
- ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:**డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మంగళవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా , అంబేద్కర్ విగ్రహం వద్ద, భువనగిరి పట్టణములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి ,మున్సిపల్ శ్రీ వాణి,వైస్ చైర్మన్ మంజుల, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు , ప్రజా ప్రతినిధులు , యస్.సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు , కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ , విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారు. విద్య , సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా,సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని గొప్ప మహానుభావుడని అన్నారు. దళితులు , వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా , విద్య ద్వారా మాత్రమే సామాజిక , ఆర్థిక పురోగతి సాధ్యమని , యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు , ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి మార్గదర్శకం...

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:**డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారతదేశానికి మార్గదర్శకం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత , భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించారని అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ సమానత్వం , సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , దేశ ప్రజల హక్కులను కాపాడు కోవడంలో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏండి ఇమ్రాన్ , ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , నాయకులు బద్ధశీ వెంకట్ రెడ్డి , ముంతాజ్ బేగం , లక్ష్మి , నిర్మల , రాజు , చింటూ , శ్యామ్ , రాజశేఖర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాగినేడు పాఠశాలకు మరో సువర్ణ అధ్యాయం

- అభినందలు తెలిపిన సర్పంచ్ సోమా కుమార్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 14:**ఇస్రో 'యువిక-2026'కు శ్రీ నిత్య ఎంపిక వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయం రాగినేడు (పెద్దపల్లి మండలం), ఏప్రిల్ 14:రాగినేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరోసారి ప్రతిష్టాత్మక విజయాన్ని సాధించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో ) నిర్వహిస్తున్న "యువిక-2026" (యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాము ) కు ఈ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఇల్లందుల శ్రీ నిత్య (తండ్రి: అంజిబాబు) ఎంపిక కావడం విశేషం.తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం 10 మంది విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం లభించగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన ఏకైక విద్యార్థినిగా శ్రీ నిత్య ప్రత్యేక గుర్తింపు పొందింది.హ్యాట్రిక్ విజయం పాఠశాలకు గర్వకారణం హైదరాబాద్‌లో 15 రోజుల పాటు నిర్వహించే యువ శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమంలో శ్రీ నిత్య పాల్గొననుంది. ఈ విజయంతో రాగినేడు పాఠశాల నుండి వరుసగా మూడోసారి విద్యార్థులు ఇస్రోకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ హ్యాట్రిక్ విజయంతో పాఠశాల జిల్లా స్థాయిలో అగ్రగామిగా నిలిచింది.ఈ విజయానికి కృషి చేసిన గైడ్ టీచర్ శ్రీ జగదీశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి గ్రామ పంచాయతీ తరఫున అభినందనలు వెల్లువెత్తాయి.ప్రభుత్వ పాఠశాలల ప్రతిభకు నిదర్శనం ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏమాత్రం తక్కువ కాదని మన విద్యార్థులు నిరూపిస్తున్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా అత్యుత్తమ మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తున్నారు. శ్రీ నిత్య సాధించిన ఈ విజయం గ్రామానికి, విద్యార్థులందరికీ గర్వకారణం" అని తెలిపారు

# అంబేద్కర్ ఆశయాల సాధనే మా ధ్యేయం...

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు , కార్యకర్తలు , యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం , సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , జిల్లా అధికారులు , చైర్మన్లు , స్థానిక ప్రజాప్రతినిధులు , అన్ని పార్టీల నాయకులు , స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మధిర మన సమగ్ర, ప్రజావాణి ఏప్రిల్ 14** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎర్రుపాలెం మండలం పేగళ్ళ పాడు గ్రామంలో ఎర్రుపాలెం పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం పోలీసు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు అర్రివే అలివే ప్రోగ్రాంలో మధిర రూరల్ సీఐ డి .మధు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించి అదేవిధంగా రోడ్డు భద్రత గురించి తీసుకోవలసిన నియమ నిబంధనలు ,రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎర్రుపాలెం ఎస్సై రమేష్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ఆదర్శం



**రాయికల్;ఏప్రిల్ 14 (ప్రజావాణి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం దేశంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణ కేంద్రంలో పీఆర్టీయు టిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు వినగానే మనకు రాజ్యాంగం,సమానత్వం, న్యాయం అనే మాటలు గుర్తుకు వస్తాయని, అంబేద్కర్ ఒక నాయకుడు కాదు, ఒక ఆలోచన, ఒక మార్గం ఒక ప్రేరణ అని అన్నారు. తరాలు మారిన చెరగని ముద్ర వేసుకున్న గొప్ప యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్,లక్కడి రాజరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,ఉపాధ్యకులు బాపురావు,మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్,సిలివేరి రమేష్, ఊసకోల రాము,ఉపాధ్యాయులు మాచర్ల మహేష్,వేల్పుల గంగారాజం,రాచర్ల చంద్రశేఖర్,ధ్యావనపెల్లి సురేందర్,సామల్ల గంగాధర్,ఉడుత రమేష్,చల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన యాత్రకు బయలుదేరిన కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 14:**మంథని నియోజక వర్గం మంథనిలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన వివిధ మార్కెట్ కమిటీలలో నిర్వహిస్తున్నటు వంటి అధునాతన పద్ధతులపై వారు అవలంబిస్తున్న తీరుపై రాబోయే రోజులలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ స్థలము,భవన నిర్మాణాలు రైతాంగానికి అవసరమైన కొనుగోలు ప్రక్రియకు కావలసిన అంశాలకు సంబంధించి అవగాహన పెంచుకునేందుకు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,డైరెక్టర్లు ఆయా రాష్ట్రాల మార్కెట్ కమిటీల విజ్ఞాన యాత్రకు బయలుదేరడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాల సాధనే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు..

- మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగాల తోనే..
- సామాజిక ఉద్యమకారుడు బాబాసాహెబ్ అంబేద్కర్..
- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట రత్నం బాబు..
- కోదాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..




**కోదాడ, ఏప్రిల్ 14/ ప్రజావాణి :**అంబేద్కర్ ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని అంబేద్కర్ త్యాగాలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, పలు వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఉన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి..



**కోదాడ, ఏప్రిల్ 14/ ప్రజావాణి :**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షు లు గట్ల నరసింహారావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.న్యాయవాద వృత్తిలో ఉన్న వారికి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు.రాజ్యాంగం కల్పించిన ఫలాలు సమాజంలోని అట్టడుగు స్థాయి వ్యక్తికి కూడా అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిలివేరు వెంకటేశ్వర్లు,దేవబత్తిని నాగార్జున, మురళి, హేమలత, చింతకుంట్ల రామిరెడ్డి, వెంకటాచలం, మంద వెంకటేశ్వర్లు, హుస్సేన్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బీసీ జేఏసీ తెలంగాణ కొమురయ్య



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోనీ కూడలి సెంటర్లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో బిసి జేఏసీ తరపున పూలమాల వేసి నివాళు లర్పించిన రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య తను మాట్లాడుతూ రాజ్యాంగాన్ని హక్కులను ప్రజాస్వామ్య హక్కులను సామాజిక హక్కులను పౌర హక్కులను కాపాడుకోవాలని కోరుచు, అంబేద్కర్ చెప్పిన ప్రకారం రాజ్యాంగ రిజర్వేషన్ 10 సంవత్సరాలకే పరిమితం అని చెప్పినాడు ఆ తరువాత రాజ్యాంగ రిజర్వేషన్ మార్పులు చేర్పులు జనాభా లెక్కల ప్రకారం చేయాలని కోరినారు బిసి జనాభా కు రిజర్వేషన్ అన్యాయం జరుగుతున్నది 60 శాతం ఉన్న రిజర్వేషన్ కి బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఈ దేశంలో స్వతంత్రం వచ్చిన నుండి ఇప్పటివరకు అన్యాయం జరుగుతున్నది, ఇప్పటిక బీసీలకు 60 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుచున్నాం, ఈ కార్యక్రమంలో బిసి జెసి మండల ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్ మోతే శంకర్ ఎండి రజాక్ రాజు తదితరులు పాల్గొన్నారు

# కాకరవాయి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి :**తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాల లింగయ్య, నల్లగట్టు చంద్ర కిరణ్, మొరపాక నాగయ్య, కొత్తపెల్లి మల్లయ్య, గుండాల మహేష్, దామర్ల కృష్ణ, కొత్తపల్లి నాగయ్య, టిడిపి మండల నాయకుడు కొలిశెట్టి బిక్షం తదితరులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్ - నో ఎంట్రీ

- పోలీస్ స్టేషన్ వద్ద అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమం.
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి వాహన పిటిషన్ దారుడు హెల్మెట్ ధరించాలి: ఎస్సై రాజేష్ రెడ్డి.







**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజావాణి):**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అరైవ్ అలైవ్(Arrive Alive)కార్యక్రమంలో భాగంగా నో హెల్మెట్ – నో ఎంట్రీ బ్యానర్‌ను ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దనీ, అతివేగం కాకుండా పరిమిత వేగంతో వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చుని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, పోలీస్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్ధంపురంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- పండ్లు పంపిణీ చేసిన యువజ్యోతి యూత్ సభ్యులు.





**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజావాణి) :**పాత ముగ్ధంపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవా దృక్పథంతో వృద్ధులకు, చిన్న పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజ్యోతి యూత్ అధ్యక్షుడు చెరిపల్లి రాజు మాట్లాడుతూ.. సమాజంలో అసమానతల తొలగింపు కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా, రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ యువజ్యోతి యూత్ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్, మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం, యూత్ ఉపాధ్యక్షుడు సుంకరి రాజు, కార్యదర్శి సదరం రాజు, ప్రచార కార్యదర్శి సుంకరి సురేష్, యువజ్యోతి యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, చెన్నారావుపేట డప్పు కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాల సాధనే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు..

- మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగాల తోనే..
- సామాజిక ఉద్యమకారుడు బాబాసాహెబ్ అంబేద్కర్..
- తుకారాం సార్ మాట్లాడుతూ
- జుక్కల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 14:**అంబేద్కర్ ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని జుక్కల్ మండల కురుమ గ్రామ అధ్యక్షులు రామ్ గోండు, తుకారం సార్ అన్నారు. మంగళవారం జుక్కల్ లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని అంబేద్కర్ త్యాగాలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ గ్రామ అధ్యక్షులు రామ్ గోండ, తుకారం సార్, బెల్లపు వార్ వీరేశం సెట్, నాగయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, న్యాయనిపుణుడు మరియు ఆర్థికవేత్త. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయనను 'బాబాసాహెబ్' అని పిలుస్తారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గరిడేపల్లి మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి షేక్ యాకోబు, షెడ్యూల్ కులాల అధ్యక్షులు పిట్ట బాబు, బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జిలకర రామస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ జగన్, గ్రామ వార్డు మెంబర్ పిట్ట ధనమ్మ సైదులు, వార్డు మెంబర్ కొత్తపల్లి వెంకటయ్య, మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య, గరిడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు మంగతి సైదా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ కార్యదర్శి షేక్ మన్సూర్ అలీ, జై భీమ్ ప్రధాన కార్యదర్శి నకిరరేకంటి రవి, మాజీ వార్డ్ మెంబర్ పిట్ట జానమ్మ నరసయ్య, నందిపాటి భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల రవి, కార్మిక సంఘం జిల్లా మాదిగ అధ్యక్షులు పిట్ట గణేష్, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండేం ధనయ్య గౌడ్, గణేష్, మాతంగి గోపి బాబు, గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, మచ్చ హుస్సేన్, బుడిగ లాజర్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దూరే వినోద్, మచ్చ పాపులు, మచ్చ నాగార్జున, పిట్ట నాగరాజ్, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగార్జున, మచ్చ గురేష్, పిట్ట రామకృష్ణ, మచ్చ విష్ణు, పిట్ట వెంకటేష్, మాతంగి దావీదు, సర్వారం పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు, మచ్చ నాగరాజు, మచ్చ వేణు డీజే, మచ్చ నాగార్జున, మాతంగివెంకట్, బొజ్జ వెంకటేష్, మాచర్ల వీరస్వామి, కొత్తపల్లి పెద్ద ముత్తయ్య, ఆలంపల్లి రాము, నందిపాటి చిన్న లచ్చయ్య, నంద్రు రాజారత్నం, బుడిగ చక్రవర్తి, శ్రీకాంత్, మాతంగి రాములు, మచ్చ నాగేంద్రబాబు, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు గడ్డం శ్రీదేవి, మాతంగి ప్రదీప్, కొత్తపల్లి మైసయ్య, ధనుష్, మహిళలు మరియు విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# చందేపల్లిలో మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవం....

- అట్టహాసంగా అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ.
- హాజరైన జే.బి రాజు గొంగిడి సునీత గోవింద్ నరేష్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ , దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే.బి రాజు , మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని , అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి , దేశాభివృద్ధికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చరిత్రలో చెరిగిపోనిది అని కొనియాడారు. వారి విగ్రహాలను ఒకే చోట ప్రతిష్ఠించడం గ్రామానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా , వారు చూపిన బాటలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యుల ఉదారతను అతిథులు కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి సంజీవ , పట్నం రాయగిరి రితీష్ , రఘు రాజు , హసిత్ , అంబేద్కర్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి రామచందర్ , అంజయ్య , వీరస్వామి , యాదగిరి , నగేష్ , శంకర్ సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామంలో మహనీయుల స్మృతిని చాటినందుకు గ్రామస్తులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్ , సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ , దూదిపాల రవీందర్ రెడ్డి , సుదగాని జయ రాములు , అరవింద్ రెడ్డి , నర్సిరెడ్డి , ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్ , నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి , రాయగిరి జ్ఞానేశ్వర్ , మంద శంకర్ , జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి , జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్ , జిల్లా నాయకులు బూడిద జానీ , మండల అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు ,కడిగళ్ళ నరసింహులు అన్ని కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఎపురి యాకన్న సురేష్ కళా బృందం వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ గార్ల జీవిత చరిత్రను , వారు చేసిన పోరాటాలను తమ పాటల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. విగ్రహాల ఆవిష్కరణ సమయంలో ప్రజలు , యువకులు “జై భీమ్” నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై రాజేష్ రెడ్డి.








**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజావాణి) :**మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సై ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ హాజరైన ప్రజలందరితో కలిసి రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్సై ని మరియు పోలీస్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు' తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో పలు పార్టీలనాయకులు





**జమ్మికుంట ఏప్రిల్ 14( ప్రజావాణి):**జమ్మికుంటపట్టణమోత్కులగూడెం మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విద్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి వారి ఆశయ సాధన యువత ముందుకు కొనగలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైస్ చైర్మన్ ముంతాజ్ అలీజావేద్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాత: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14 :**మండల విద్యా వనరుల(MRC) కేంద్రం గరిడేపల్లి నందు జయంతి ఉత్సవాన్ని మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.......... ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను, స్వేచ్ఛ, సౌభ్రాతత్వాన్ని అందించటానికి ఆ మహనీయుడు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు........ ఇట్టి కార్యక్రమంలో సి ఆర్ పి లు అశోక్ కుమార్ ఉమా మెసెంజర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మహోనుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టం :మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి)** మునుగోడు నియోజకవర్గం చండూరు ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని రచించాడని బిఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ల బిక్ష వల్ల ఈరోజు ఎంతోమందికి సర్పంచులు గాని ఇతర ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. ఆయన స్ఫూర్తితో చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కెసిఆర్ సారధ్యంలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు కుల వివక్ష లేకుండా అందరూ సమానమే అని తెలిపి అందరినీ ఒకటి చేసిన అంబేద్కర్ మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు స్వతంత్ర భారతదేశనికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించడానికి కొనియాడారు18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావాలని కొట్లాడి సాధించినాడని తెలిపారుఆయన ఏ ఒక్కరికి ఏ కులానికి సొంతం కాదని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు ఆయన చేసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ తెచ్చుకుని ఈరోజు ఇంత అభివృద్ధి జరుగుతుంది ఇప్పుడు ఆయన అందరికీ మహోనుభావుడు మాత్రమే కానీ రానున్న బావితరాలకు శ్రీరాముడు వెంకటేశ్వర స్వామి లాగా ఆయన ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుని దేవుడులా పూజిస్తారని అన్నారు అంబేద్కర్ అందరికీ



జ్ఞానం పెంచుకోవాలని దీనివల్ల అందరూ చదువుకొని చదువుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు ఆయన రాజ్యాంగం రాయడం పట్ల ఆయన స్ఫూర్తితోటే ఈరోజు ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీ గురుకులాలు వచ్చాయని తెలిపారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అంబేద్కర్ స్ఫూర్తితో కొట్లాడే సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి తాగునీరు కరెంటు నిరంతరాయంగా వచ్చేవని కానీ ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణ లోపం వల్ల చాలా ఇండ్లకు కృష్ణా జలాలు రావడం లేదని అన్నారు అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరారు రైతులు వరి ధాన్యం కోసిన తర్వాత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని కష్టాలే ఉన్నాయని ఎద్దేవ చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ తో గాని సంబంధిత మంత్రులతో గాని



మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు అదేవిధంగా మనకు వచ్చే సాగునీటి విషయంలో కూడా ప్రభుత్వంతో మాట్లాడాలని మునుగోడుకు ఎలాగైనా సాగునీరు వచ్చే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఎత్తపూ మధుసూదన్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి సత్తయ్య ఉప సర్పంచ్ సరీకొండ ముత్యాలు అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు పందుల రాజు బొమ్మల సురేష్ బొల్లెద్దు శశిధర్ పందుల రమేష్ బొల్లెద్దు వెంకటేష్ పందుల రవి వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో గరుడ సేన యువజన సంఘం

- **డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**

**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:**సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను గరుడ సేన యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరుడ సేన యువజన సంఘం అధ్యక్షుడు జోగ్యల్ల రాజు మాట్లాడుతూ అంబేద్కర్ గారిని జయంతి రోజే కాకుండా ప్రతిరోజు ప్రతి



విషయంలో గుర్తించుకోవాలి అన్నారు. అలాగే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. మన కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసాడు అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ప్రతిగడపకు ప్రతి గ్రామానికి ప్రతి పట్టణానికి వెళ్లి ఆయన చేసినటువంటి త్యాగాలను ఆ మహనీయుని గురించి ఎంత చెప్పినా తక్కువే ఎన్ని త్యాగాలు చేసిండో అందరికీ తెలియజేయాలని అని సూచించాడు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షుడు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి పోచయ్య, ప్రచార కార్యదర్శి దుర్గేష్, కుమార్, చింటూ, మహేష్,అరుణ్, నవీన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా రక్త దానం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి







**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజావాణి):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజురాబాద్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారుఅదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐ క్యాంప్ బ్లడ్ క్యాంప్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసారుఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు..

- **నివాళులర్పించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై,అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా సాధికారతకు ఆయన



చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం పరితపించిన విశ్వమానవుడని ఎస్పీ అభివర్ణించారు.నేటి యువత,ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ క్రమశిక్షణను,పట్టుదలను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం,ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని,ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటూ,చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.రాజ్యాంగ స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ,సామాన్య ప్రజలకు చేరువైనప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్,ఆర్.ఐ లు నాగరాజు,శ్రీశైలం,ఎస్సైలు,ఆర్.ఎస్సైలు మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరేష్

- **రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన పెంచుకోవాలి**
- **ఎస్సై చలి కంటి నరేష్**



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో యువత అవగాహన పెంచుకోవాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ కోరారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు బాటలో నడవకుండా మంచి మార్గంలో నడిచి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. యువకులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండి గ్రామానికి ఈ దేశానికి ఉత్తమ పౌరులుగా నిలవాలని ఆయన కోరారు. ఎదుటివారికి ఏదైనా ఆపద వస్తే వెంటనే స్పందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన యువతకు సూచించారు. ప్రస్తుతం విపరీతంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన పెంచుకోవడమే కాకుండా ఇతరులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలని, ప్రమాదాలను నివారించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కీత వారి గూడెం గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పిడమర్తి అంజి, అంబేద్కర్ యూత్ సభ్యులు అమరారపు శివాజీ, కడప అనిల్, బండారు వేణు, అమరారపు భరత్, బండారి విజయ్, పిడమర్తి వివేక్, విక్కి, సన్నీ, గోపి, సాయి, గురవయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, వీరబాబు, చింటూ, రాంబాబు, సైదులు, ప్రశాంత్, భరత్, తరుణ్ , శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లచేరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్....

- **ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్14:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై , స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరి శుభ్రత పెరుగుతుందని , ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆయిలయ్య తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్...

- **ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**
- **హాజరైన మాజీ మంత్రి ఆలేరు మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు.**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు , వంగపల్లి గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తో కలసి మంగళవారం రోజు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా చిన్న కందుకూరు గ్రామంలో సిసి రోడ్డు , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్ 14:**పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అంగన్వాడీ సిబ్బంది సేవలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అభివృద్ధి, మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.స్మార్ట్‌ఫోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో,డిజిటల్ సేవలు అందించడంలో టీచర్లకు మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,స్థానిక నాయకులు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14** :గరిడేపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శ్రీమతి ఆర్ సరోజ గారి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను అందరు తప్పకుండా పాటిస్తూ అంబేద్కర్ కలలు కన్నా సమాజం కొరకు పాటుపడాలని కోరినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి సూపరింటెంట్ మల్లికార్జున్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మొయినుద్దీన్ ఏపీవో సురేష్ ఈసీ సుజాత కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేశ్వర్లు అటెండర్ దుర్గయ్య మేకపోతుల అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి లో డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 14.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కోతులగుట్ట ప్రాథమిక హాస్పిటల్లో ఈరోజు రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను మంగళవారం నాడు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడా. బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికి అనేక రకాలైన హక్కులు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యం గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎంతో ప్రయోజనం చేకూర్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎన్ సీ యూ వైద్యులు డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బొజ్జి, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, అనసూర్య, దేవిప్రసన్న, తేజ,తులసి, నగేష్, బాపిరాజు, రాజు, భద్రమ్మ, జోగయ్య, భద్రకాళి, కన్నమ్మ, శ్రావని,ప్రసాద్, జానీ, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్....

● ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :**యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. మంగళ వారం రోజు అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత , అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు. అంటరాని వారు పాఠశాలలోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

● చెన్నారావుపేట తాసిల్దార్ అబిద్ అలీ



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజావాణి)** :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని చెన్నారావుపేట తాసిల్దార్ అబిద్ అలీ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతల తొలగింపునకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రషీద్, జూనియర్ అసిస్టెంట్లు, మండల జీపీఓలు, రికార్డు అసిస్టెంట్లు, కార్యాలయ అటెండర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమాఖ్య కార్యాలయం లో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 14:** ఈరోజు . బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది బడుగు బలహీన వర్గాలకు వారు చేసిన సేవ గుర్తుచేసుకోవడం జరిగినది, ఈ కార్యక్రమం ఏపీఎం డి. అజయ్ నాయక్, సీసీ సైదులు, కవిత, విఓ ఏ లు వెంకటేశ్వర్లు, సరిత, స్రవంతి, పద్మ, శ్రీవాణి, రవీందర్ రెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

## ఉదయ్ భాస్కర్ కాలనీ లో యం. ఆర్. పి. యస్. నాయకులు ఆధ్వర్యంలో, డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు.



**ప్రజావాణి ప్రతినిధి. కూనవరం మండలం ఏప్రిల్ 14.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండల కేంద్రం టేకులబోరు ఉదయభాస్కర్ కాలనిలో డాక్టర్. బి. ఆర్. అంబెద్కర్ 135.వ. జయంతి వేడుకలు ఘనంగా జారుకున్నారు. ముందుగా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి చిట్రపటా నికి పూలమాల లు వేసినారు. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి యం. ఆర్. పి. యస్. సీనియర్ నాయకులు గడ్డం వేంకటేశ్వరరావు మాట్లాడు తూ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారు చిన్నప్పుడు చదువు కునే రోజుల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొని, పట్టుదల తో చదివి భారత రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగినారు. అందుకని ప్రతి ఒక్కరూ చదువు కోవాలి అని మాట్లాడినారు . ఈ కార్యక్రమం లో యం. ఆర్. పి. యస్. సీనియర్ నాయకులు గడ్డం వెంకటేశ్వరరావు, కార్పెంటర్స్ యూనియన్ నాయకులు ఏలిపే రమేష్, యం. ఆర్. పి యస్. నాయకులు ఎచ్చు రవి, మరపాక. శ్రీను, గుర్రం. వినయ్, సత్యరపు. నాగరాజు, గద్దల, రాంబాబు, తుంగ, రాంబాబు, గడ్డం. నవీన్ ,గుర్రం. బబ్లు, సంపత. వీరబాబు, యడ్ల, శ్రీను, గద్దల, సాగర్ మొదలగు వారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కామవరపుకోటలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం కామవరపుకోట పాతూరు సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం డివిజన్ కార్యదర్శి కొండా రాము అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని కొనియాడారు ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య ప్రాముఖ్యత గురించి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల బాబురావు కలపాల చందు నాయకులు ప్రసాదు స్త్రీ విముక్తి మహిళా సంఘం నాయకురాలు లక్ష్మక్క పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం రూపకల్పన..“డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్”...

- అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్
- సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం
- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 14):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, “ఒక వ్యక్తి -- ఒక ఓటు” అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్” (అర్రైవ్ అలైవ్) కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలే జగనన్న ఆశయాలు ...

- వైయస్సార్సీపి పాలనలో సామాజిక న్యాయం జరిగింది
- పలాసలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ప్రతినిధి అర్పించిన వైఎస్ఆర్సిపి నేతలు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** భారత రత్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయమని వైయస్ఆర్సీపీ పలాస నేతలు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, బమ్మిడి దుర్యోధనరావు, శిష్టు గోపి సంయుక్తంగా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ నేతలు మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఆలోచన విధానమే మన దేశాన్ని ప్రపంచ దేశాలలోనే ఒక భిన్నమైన దేశంగా నిలబెట్టిందని అభిప్రాయపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.. అంబేద్కర్ ఆలోచనలనే తన ఆశయాలుగా మలుచుకొని ఆయన కలలుగన్న సమానత్వ సమాజ స్థాపన దిశగా ముందుకు సాగారు అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాల తో పాటు అనేక చిన్నచిన్న సామాజిక వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని వారు గుర్తు చేశారు. ఒక విధంగా సామాజిక న్యాయం వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలపై దాడులు చేస్తూ, వాళ్లను అన్ని విధాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ, అణచివేసే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. ఒక విధంగా మన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, కేవలం రెండేళ్ల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడంతో పాటు పరిపాలనలో పూర్తిగా విఫలం అయిందని, ప్రజలు మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని పట్టం కట్టేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మీసాల సురేష్, ఆర్ట్ లక్ష్మణ్, మోహన్ రావు, పలువురు వైసిపి నేతలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పుష్పమాలతో ఘనంగా నివాళు లర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిషత్ సూచనల మేరకు రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ దేశానికి సేవలందించారు అని శ్రీకాకుళం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు అన్నారు. సామాజిక సమరసత, రాజ్యాంగ రూపకల్పన, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆయన మరణానంతరం 1990 లో భారతప్రభుత్వం అంబేద్కర్ కు భారతరత్న ప్రదానం చేసిందని ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మరియు మందస మండల ఇంచార్జ్ పేరాడ యోగి అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను నేటితరం పాటిస్తూ ఆయన ఆశించిన సామజిక సమరసతని కాపాడుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు హనుమంతు మురళీమోహన్ దొర అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి బూర్జిపేట హరికృష్ణ, ఐటీ కోకన్వీనర్ వమరవెల్లి శ్రీనివాసరావు,టౌన్ ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు, పొందర ద్రోణ బెహరా, సనపల కృష్ణారావు మరియు కూటమి నాయకులు,మహిళమూర్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రాష్ట్రస్థాయి అవార్డులు ప్రసంగి విద్యార్థులవే ఖ్యాతి నిలబెడుతున్న డ్యాన్స్ స్టూడియో ఫిట్‌నెస్ సెంటర్

● ఈ నెల 20 నుంచి సదరు స్టూడియోలో సమ్మర్ క్యాంపు షురూ



**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజావాణి):**వేదిక ఏదైనా అక్కడ జమ్మికుంట ఖ్యాతిని నిలబెట్టే దిశగా ప్రసంగి డ్యాన్స్ స్టూడియోను డ్యాన్స్ మాస్టర్స్. డైరెక్టర్. తీర్చిదిద్దుతుండటంతో సదరు స్టూడియో విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయి అవార్డులుసంపాదిస్తు?న్నారు దీంతో జమ్మికుంట పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు జమ్మికుంట ఖ్యాతి నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొంటున్నారుఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ స్టూడియోలో ఈ నెల 20 నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు డ్యాన్స్ స్టూడియో డైరెక్టర్ ఎన్. శ్రీలత తెలిపారుఆసక్తి గల వారు సదరుస్టూడియోలో లేదా 9573551643,9573831643 నంబర్లలోసంప్రదించొచ్చని పేర్కొన్నారుఉన్నత విద్యావంతుడు అయిన ప్రసంగి సారథ్యంలో స్టూడియో మరింతముందుకు సాగుతున్నదనిప్రసంగి డ్యాన్స్ స్టూడియోలో జాయిన్ అయిన ప్రతీ ఒక్కరినీ డ్యాన్స్ మాస్టర్లు మానిటర్ చేస్తూటీమ్ పరంగానేకాకఇండివిద్యువల్‌గానూ ప్రతీ ఒక్కరు ఎక్సెల్ అయ్యేలా శ్రద్ధకనబరుస్తున్నారని స్టూడెంట్స్ పలువురు చెబుతున్నారు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపడమే త న టార్గెట్ అని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో సారథి ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ ప్రసంగి వెల్లడించారు. జమ్మికుంట పట్టణ మండల పరిసరసమీప ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించడమే తన లక్ష్యమని పేర్కొన్నారుఈ ప్రాంతంలోని ఆర్టిస్టులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు కరీంనగర్ వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదని అలా కాకుండా వారికి సమీపంలోని జమ్మికుంటలో ఉంటూవారిని ప్రోత్సహిస్తూ వారిలో ధైర్యంఆత్మ విశ్వాసాన్ని నిండుగామెండుగానింపుతూ వారిని వారి లక్ష్యం వైపు ముందుకు నడిపించడమే తనటార్గెట్‌అని వివరించారు పిల్లలకు వారి చదువుల విషయంలోనూ సరైన మార్గనిర్దేశనంచేస్తానని విద్యార్థుల నడత, నడక సన్మార్గంలో ఉండేలా తన వంతు సూచనలు సలహాలు ఇస్తానని, ముఖ్యంగా చిన్నారులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తాననిఅమ్మాయిలను అనుకోని పరిస్థితులు ఏవి ఎదురైనా తట్టుకునినిలబడగలిగే శక్తిమంతులుగా తీర్చిదిద్దేం దుకు తనవంతుకృషి చేస్తానని ప్రసంగి చెప్పారు విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్య అనేఆలోచన రాకుండావారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తానని ప్రసంగివెల్లడించారు

# 20 ఏళ్ల రికార్డు మిస్!

వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22



ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం. కేవలం ప్రస్తుతం సీజన్లోనే 5 మ్యాచ్‌ల్లో 200 పరుగులు సాధించి 263.15 స్ట్రైక్ రేట్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్‌ను ఎదుర్కొన్న మొదటి బంతికే సిక్స్ బాదడం, జోష్ హేజిల్‌వుడ్ వంటి విదేశీ పేసర్లపై ఆధిపత్యం చలాయించడం వైభవ్ ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో వైభవ్ డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో మొదటి వైఫల్యం. ఈ క్రమంలోనే మాజీ క్రీడాకారుడు సైమన్ డల్ వైభవ్‌కు ఓ ముఖ్యమైన హెచ్చరిక చేశాడు. 15 ఏళ్ల వయసులో వచ్చే స్టార్‌డమ్, డబ్బు అతనిని తప్పుదోవ పట్టించకూడదని, మేనేజ్‌మెంట్ కంపెనీల స్వార్థానికి బలవ్వకుండా తన కెరీర్ సుదీర్ఘంగా సాగేలా చూసుకోవాలని సూచించాడు. వైభవ్ తనపై వచ్చిన విమర్శలను పక్కన పెట్టి, ఐర్లాండ్ పర్యటనలో సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# బుమ్రాకు రవిచంద్రన్ అశ్విన్ మద్దతు



ముంబై ఇండియన్స్ ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. గత ఐదు ఐపీఎల్ ఇన్నింగ్స్‌ల్లో అతడు ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ఈ వికెట్ల కరువు రెండు సీజన్ల పాటు కొనసాగుతోంది. ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్‌తో పాటు, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్ లేకుండానే వెనుదిరిగాడు. అయితే, ఈ గణంకాలపై టీమ్ ఇండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరంగా స్పందించాడు. బుమ్రాను విమర్శించడం సరికాదని, ఆయన విలువ.. వికెట్లలో కాకుండా పరుగుల నియంత్రణలో ఉందని స్పష్టం చేశాడు. తాజా గణాంకాల ప్రకారం, బుమ్రా ఏకంగా 122 బంతుల నుండి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇదే అత్యంత సుదీర్ఘమైన వికెట్ లేని సమయం. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్లు దక్కించుకోలేకపోయాడు. తాజాగా ఆదివారం వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లోనూ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి వికెట్ లేకుండానే ఇన్నింగ్స్ ముగించాడు. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 20 ఓవర్లలో 240 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, ముంబై బౌలర్లలో బుమ్రానే అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడం విశేషమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బుమ్రా వికెట్లు తీయడం లేదనే చర్చ జట్టు ప్రయోజనాలను దెబ్బతీస్తుందని అశ్విన్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నాడు. వాంఖడే వంటి హై-స్కోరింగ్ వేదికలపై వికెట్ల కోసం ప్రయత్నించడం కంటే, పక్కాగా యార్కర్లు వేస్తూ పరుగుల ప్రవాహాన్ని అడ్డుకోవడం చాలా ముఖ్యమని అన్నాడు. బుమ్రా చేస్తున్నది అదేనని, ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తూ పరుగులు ఇవ్వకుండా ఒత్తిడి పెంచడం వికెట్లు తీయడం కంటే విలువైనదని అశ్విన్ వివరించాడు. టీ20 క్రికెట్‌లో బౌలింగ్ అనేది భాగస్వామ్యంతో కూడిన పని అని, ఒక ఎండ్‌లో బుమ్రా ఒత్తిడి పెంచితే మరో ఎండ్‌లో వికెట్లు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశాడు. వరుసగా వికెట్లు దక్కకపోయినా, బుమ్రా తన ఎకానమీ రేటును మాత్రం అద్భుతంగా మెయింటైన్ చేస్తున్నాడు. కేవలం రెండు మ్యాచ్‌ల్లో తప్ప మిగిలిన అన్ని సందర్భాల్లోనూ ఆయన ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. రికార్డు స్కోర్లు నమోదవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8 లేదా 9 ఎకానమీతో బౌలింగ్ చేయడం ఒక గొప్ప విషయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే బుమ్రా ఇచ్చే ఈ ఎకానమీ సపోర్ట్ చాలా అవసరం. వికెట్లు ప్రజెంట్ రాకపోయినా, తదుపరి మ్యాచ్‌ల్లో బుమ్రా ఖచ్చితంగా తన సత్తా చాటుతాడని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. మరోవైపు ఇప్పటివరకు టోర్నీలో నాలుగు మ్యాచ్ లు ఆడిన ముంబై.. కేవలం ఒక్క మ్యాచ్ లోనే గెలుపొందింది. దీంతో 8వ స్థానంలో ప్రజెంట్ నిలిచింది.

## ఏప్రిల్ 17న హైదరాబాద్‌కు

# ప్యాట్ కమిన్స్..

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో తీపి కబురు అందింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ త్వరలోనే జట్టుతో చేరబోతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయంతో జోరు మీదున్న హైదరాబాద్‌కు, కమిన్స్ రాక మరిన్ని ఆశలను చిగురింపజేస్తోంది. గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం. గతేడాది జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు. కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్



రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా ఇది అసంబద్ధం. సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు. అద్భుతం.'అని క్రిష్ శ్రీకాంత్ కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 216 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. హెన్రిచ్ క్లాసెన్(26 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో 4 సిక్స్‌లతో 28), సలీల్ అరోరా(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. డోనవన్ ఫెరీరా(44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 69), రవీంద్ర జడేజా(32 బంతుల్లో 5 ఫోర్లతో 45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో అరంగేట్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4/34), సకీబ్ హుస్సేన్(4/24) నాలుగేసి వికెట్లు తీయగా.. ఎషాన్ మలింగా(2/31) రెండు వికెట్లు పడగొట్టాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించాడు.

# 19ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో చరిత్ర సృష్టించిన ప్రఫుల్



అరంగేట్ర యువ పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ అద్భుత ప్రదర్శనతో సొంతగడ్డపై ఆరెంజ్ ఆర్మీ అద్భుత విజయం నమోదు చేసింది. ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థి రాజస్థాన్‌ను 57 పరుగుల తేడాతో చిత్తు చేసింది. 216 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అయితే సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ ఘనత ప్రఫుల్, సాకిబ్‌కే దక్కుతుంది. ఐపీఎల్ కెరీర్‌లో ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే ఈ రేంజ్ ప్రదర్శన చేసిన ప్రఫుల్, సాకిబ్ అసలు ఎవరు అని ఫ్యాన్స్ నెట్టింట వెతుకుతున్నారు. 24 ఏళ్ల ప్రఫుల్ మహారాష్ట్రకు చెందిన బౌలర్. అతడు తన అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టి ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రఫుల్ హింగ్ ముఖ్యంగా ఫుల్ ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో సహా ధ్రువ్ జురెల్, ప్రిటోరియస్‌ను పెవియన్ చేర్చి, 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. గతంలో ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మూడు వికెట్లు పడగొట్టింది మాత్రం ప్రఫులే. సాకిబ్ హుస్సెన్ బిహార్‌కు చెందిన క్రికెటర్. గతేడాది జరిగిన మినీవేలంలో అతడిని సన్‌రైజర్స్ రూ.30 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. 2024లో కేకేఆర్ సాకిబ్‌ను కొనుగోలు చేసినా బరిలో దింపలేదు. దీంతో సాకిబ్ సత్తా చాటుకోవడానికి ఇన్నేళ్లు పట్టింది. గతేడాది జరిగిన డొమెస్టిక్ లీగుల్లో సాకిబ్ బుల్లెట్ లాంటి బంతులు సంధించి బ్యాటర్లకు వణుకు పుట్టించాడు. దీంతో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ దృష్టిలో పడ్డాడు. ఇక ఐదో మ్యాచ్‌లో అవకాశం దక్కించుకున్న అతడు ఈ ఛాన్స్‌ను రెండు చేతులా అందింపుచ్చుకున్నాడు. అతడి టాలెంట్ ప్రపంచానికి చాటుకున్నాడు. ప్రస్తుతం ఈ ఇద్దరి పేర్లు క్రీడావర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయాయి. ఈ మ్యాచ్‌తో ప్రఫుల్, సాకిబ్ అరుదైన లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. ఐపీఎల్ అరంగేట్రంలోనే 4 వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో నిలిచారు. ఇప్పటిదాకా ఈ ఘనత ఐదుగురు బౌలర్లు సాధించారు. గతంలో షాదాబ్ జకాతి, అశ్వని కుమార్, పాల్ వాల్థాటి ఈ ఫీట్ సాధించారు. వీళ్లంతా ఈ ఘనత అందుకున్ననాటికి అన్‌క్యాప్డ్ ప్లేయర్లు కావడం విశేషం. సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 భారీ ఛేదనలో బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. డొనోవన్ ఫెరీరా (69), రవీంద్ర జడేజా (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు.



# నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్ : కెరీర్‌పై మళ్లీ ఫోకస్

గతంలో రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడ్డ నివేదా తాజాగా మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్న రజిత్ మళ్లీ సినిమాల్లో బిజీ కావాలనుకుంటున్న నివేదా 'మెంటల్ మదిలో', 'చిత్రలహరి' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు విరామం ఇచ్చి ఇప్పుడు మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, బిజినెస్ మేన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడి 2023లో వెండితెరకు దూరమయింది.పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇద్దరూ హింట్ కూడా ఇచ్చారు. ఈ తరుణంలో మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ సినిమాల్లో బిజీ అవ్వాలని నిర్ణయించుకుంది. గతంలో స్టార్ హీరోలతో నటించిన నివేదా... ఇప్పుడు కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా (క్యారెక్టర్ రోల్స్) చేయడానికి సిద్ధమని మేకర్స్‌కు సందేశాలు పంపుతున్నట్టు సమాచారం.

ప్రేమ కోసం, ఎదుగుతున్న కెరీర్‌ను పణంగా పెట్టిన నివేదా పరిస్థితిని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్న నటి కాబట్టి ఆమెకు మంచి కమ్‌బ్యాక్ లభిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# రూటు మార్చిన ఎంఎస్ రాజు

ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్.ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.




# డ్రాగన్ లో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

-----



# తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

## : 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.





# హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com